పెద్ద కథ:

# దేవుడివుత్తరం

సంక్రాంతి వెళ్ళిన మరుసటిరోజు నిన్న పెట్టిన రంగురంగుల ముగ్గులు యింకా చెరిగిపోలేదు. మన దేశానికి ఆయువుపట్లయిన గ్రామాలే పండుగ వేడుకలను బాగా జరుపుకుంటాయి. సంక్రాంతిశోభను ఆంధ్రగ్రామాల్లోనే తనివి తీరా చూడవచ్చు.

ఆదినారాయణగారు వరండాలో వాలుకుర్చీలో పడుకుని భుక్తాయాసం తీర్చుకుంటూనే మధ్యమధ్య ఓకునుకు తీస్తున్నారు. ఆయనదగ్గరలోనే నవారు మంచం చాటున పిల్లలంతాచేరి అన్నాలాట ఆడుతున్నారు.

ఆ ఆటలో ఆదినారాయణగారి పెద్ద కొడుకు కూతురు గాయిత్రి భార్యగానూ కూతురుకొడుకు శేషగిరి భర్తగానూ, అచ్చంగా గృహసీను నిర్వహిస్తున్నట్లే అంతలోనే కోపం... అంతలోనే విసుగూ, మరికాస్సేపటికే యెనలేని ప్రేమా. ఒలుకబోస్తూ శేషగిరి గాయిత్రి మీద అధారటీ చేస్తుంటే గాయిత్రి "నేనేంతక్కువ?" అన్నట్లు సమవుజ్జీ లాగా బావకి జవాబిస్తోంది. అదే ఆక్టింగ్ భర్త" అనబడే శేషిగిరికి.

"ఇదిగో... మిమ్మల్నే... ఆపసి పెధన అలాకక్కటిల్లుతుంటే... చుట్ట కాలుస్తూ కనీసపాట్లు పడకపోతే. కాస్త వుయ్యాల... ఊపితే... పాపం వస్తుంచా?" సాగదీసుకుంది గాయిత్రి.

"అమ్మగారూ... గేదెల్ని ఇడిచినా చద్దిబువ్వెడితే సెరువుకాడ" కట్టి వెడతా... పెయిదూడ ఉరెగెతుతోంది:. బేగిరండమ్మో" బిగ్గరగాఅరుస్తున్నాడు ఓచిన్నకుర్రాడు "వుండరా వెధవా- చెప్పలేసిన నక్కలా అరుస్తున్నావు- మడిగట్టుకు తగులడ్డాను! ఆ శేబీ యెక్కడ చచ్చిందో చూడు. యేడి శెట్టీ వ్ పుస్తకమో చతువుతూ ఈ ప్రపంచం అన్నం నీళ్ళూ మరిచిపోతుంది, చూసిరాపో... తువ్వాలు పమిట పరికిణీలో దోపుకుంటూ పూపిరి సలపకుండా పనిచేస్తున్న బాపభమ్మ లాగా అభినయిస్తోంది. యెనిమిదేళ్ళ గాయిత్రి. "ఇదిగో యేమేవ్... నా వుత్తరీయం... యేగంగలో కలిపారూ ...ఇల్లంతా వెతికినా కన్పించిచావలా ... అవతల మీటింగుకు వెళ్ళాలి... నీ మడి తగలబడా... ఇలా ఇచ్చిపో" గంతులేస్తున్నాడు శేషగిరి.

గోవిందరాజు సీతాదేవి

తాతగారి స్వరాన్ని అనుకరిస్తూ.

ఇంతలో సంక్రాంతి గంగిరెద్దు మేళాం వాకిట్లోకివచ్చి "అయ్యగారికీ దణ్ణంపెట్టూ... డూ... డూ... బసవన్నా" అంటూ రాగిఅకుల బూరాలు వూదుతున్నారు ఇద్దరబ్బాయిలు గంగిరెద్దు ఆదినారాయణగారి రెండోకొడుకు రామం కూతురు అరవింద. చేతులు కిందఆర్చి నాలుగు కాళ్ళతో నడుస్తుంటె అక్షితం రాత్రి పేరంటంచేసి వచ్చి. విడిచి పడేసిన రకరకాల టెర్లిన్ నైలాన్ చీరెలు వగైరా గంగిరెద్దు వీపుని అలంకరించినాయి. "డూ...డూ బసవన్నా" అంటూ బూరా వూదుతున్నాడు. బుగ్గలు బూరెల్లాగా పొంగించి శ్వాసబిడుస్తూ

ఈ గంగిరెద్దు మేళాం శ్రవణానందంగా, విన్పిస్తున్నా ఆదినారాయణ గారికి నిద్రాభంగం కలగలేదుగాని మనవరాలు గాయిత్రి అచ్చంగా తన భార్య జానకమ్మలాగా ఆక్టింగ్ భర్త శేషగిరిమీద, కారాలు మిరియాలూ నూరుతుంటే గమ్మున మెళుకువవచ్చి ఇంకాస్త శ్రద్ధగా వింటూ గాయిత్రి "బరాట్ట"కి శేషగిరి భయపడి తన భర్త క్యారెక్టర్ సరిగా నిర్వహించలేక బిత్తరపోయి చూస్తుంటే ఆయన ఇంక ఆగలేక.

"ఒరే... శేషూ... అది ఇలా అరుస్తుంటే చవటలాగా మె...మె... అంటావేరా! "నీ మడీ గిడీ అవతల పెట్టు... ముందు నా వుత్తరీయం ఇలా యివ్వు "అని గట్టిగా అడగరా" అంటూ సరిగ్గా కుర్చీలో కూర్చున్నారు. గాయిత్రి చెప్పే జవాబు సరీగ్గా వినాలన్నట్లు.

"అమ్మో... తాతయ్యా... నిద్ర పోటల్లా..." అంటూ మంచం తోసుకుంటూ అందరూ ఒక్కసారి పారిపోబోయి మంచంతోసహా ఆదినారాయణ గారిమీద పడ్డారు

అప్పటివరకూ పనిచేసి అలసిపోయి పమిటపరుచుకుని గడపమీద తలవుంచి నిద్రిస్తున్న జానికమ్మ ఈ సంభాషణ వినీ విననట్లు వింటూ ఆఖరున భర్త మనవడిని వెంటేసుకుని గాయిత్రిమీద అధారిటీ ఆరంభించబోయేసరికి ఆవిడ వళ్ళు మండి మనవరాలికి తనూ సలహా యిద్దామని "యెందుకులే... చుట్టూ అల్లుళ్ళూ...కోడళ్ళూ మసులుతున్నారు. అప్రతిష్ట..." అనుకుని వుద్రేకాన్ని అణచుకుంటూ వుండగానే "కాగల కార్యం గంధర్వులే తీర్చారు" అన్నట్లు మంచం తిరగబడటం పిల్లలంతా అన్నీ విడిచేసి పారిపోవటంతో "తిక్క వదిలింది... అయ్యగారికి" అనుకుంటూ

ఇటునించి అటు వత్తిగిలి పడుకుని కళ్ళుమూసింది... కాని... నిద్రమత్తు కాస్తా యెగిరి చక్కాపోయింది

పిల్లలందరూ నట్టింట్లో నాలుగు రోజులు పచ్చపచ్చగా తిరుగుతూంటే చూచుకోవాలని జానికమ్మ కలలు గంటూ భర్తనిపోరి... అందరికీ వుత్తరాలు రాయించగా రాయించగా ఒకరికి వీలుంటే ఒకరికి వీలుగాకంటూ యెలాగైతేనేం ఆదినారాయణగారి ముగ్గురు కొడుకులూ నలుగురు కూతుళ్ళూ సంక్రాంతికివచ్చి నట్టింట నాలుగు రోజులు కుటుంబాలతోసహా వున్నారు తమ సంతానాన్ని తనివితీరా చూసుకుని మురిసిపోయారు ఆ భార్యాభర్తలిద్దరూ. అందరిలోకీ ఆఖరుది సరోజ. పెళ్ళి జరిగి నాలుగు సంవత్సరాలైనా, యెప్పటికీ నూతన వధువులాగా పడకగదిలోంచి బయట కాలుపెట్టదు భర్త భాస్కరంతో ఒకటే కబుర్లు

పండుగ వెళ్లిన మూడోరోజు అందరూ వెళ్లి పోయారు. ఇల్లంతా చిన్నబోతుంటే బిక్కుబిక్కుమంటూ భార్యాభర్తలిద్దరూ కాస్త యెంగిలిపడి వాకిట్లోకూర్చున్నారు యెవరిఆలోచనల్లో వాళ్లు కొట్టుమిట్టాడుతూండగానే సంధ్యదీపాలు వెలిగించారు,

ఆది నారాయణగారికి వుద్యోగం చెయ్యవలసిన అవుసరం అంతలేదు, పిత్రార్జితం పాతికెకరాల సుక్షేత్రమైన మాగాణిపొలం స్వంతంగా చేసుకుంటూ హాయిగా పూర్వులుకట్టించిన ఇంట్లోనే పిల్లలందరినీ పెంచి పెద్దచేసి, అవుసరం అయినపుడల్లా కాస్త కాస్త పొలం అమ్మగా ఆఖరికి సరోజ పెళ్ళి పూర్తి అయేసరికి మూడెకరాల్లోకి వచ్చింది ఇంక సేషజీవితం 'కృష్ణారామా' అనుకుంటూ ఆ ఇంట్లోనే గడపటానికి నిశ్చయించుకున్నారు. భార్యాభర్తలిద్దరూ పండగకీ వచ్చినప్పుడు పెద్దకొడుకు అన్నాడు తండ్రితో "పెద్దవాళ్లయి... ఇక్కడ వంటరిగా యెందుకునాన్నా నాదగ్గరికి వచ్చేయండి" అని

పెద్దకోడలు డాబుసర్జాలనే ఆ గెజెటెడ్ ఆఫీసర్, జీతంచాలక ఇబ్బంది పడటం ఆ తల్లిదండ్రులు యెరుగును

ఇంతలో రెండోకొడుకు సూర్యం అందుకున్నాడు "నివొక్కడి దగ్గరే యెందుకన్నయ్యా... పొలం కవులు కిచ్చేసి ఆరునెలలు నీ దగ్గర... ఆరు నెలలు నాదగ్గిరా వుంటారు. "అంటూ అన్నగారి బాధ్యత సగం తగ్గిస్తూ వదినగారి మెప్పుకోసం ఆమెవైపు చూశాడు అయినా కామేశ్వరి ప్రసన్న సూచకంగా ఒక్క చిరునవ్వైనా పారేయలేదు హతాసుడైనాడు రామం,

"ఇదంతా చూస్తుంటే వాసుకి వళ్లు మండిపోయింది, అన్నగార్ల స్వభావాలకి అమ్మా...నాన్నగారూ నాదగ్గరే వుంటారు... మీకెవరికన్నా యెప్పుడైనా చూడాలన్పిస్తే వచ్చి నిరభ్యంతరంగా చూడవచ్చు..."

"నువ్వు మా అందరికంటే ... యెంత పెద్ద ఆఫీసర్వైనా ఇద్దరినీ భరించగల ధీమా వున్నా... ఆ దేశం గానిదేశంలో తెలుగు మాటకేకరువుపడి యేం వుండగలరు?... వాళ్ళకి కాస్త కాలక్షేపం కావాలా?" ఆగిపోయింది చిన్నకోడలు

ఇంక ఆ విషయం పెంచటానికి ఇష్టంలేనట్లు ఆదినారాయణగారు నిర్మోహమాటంగా అనేశారు. అరేయ్ అబ్బాయిలూ...మేమిద్దరం... ఈఇల్లు విడిచి...ఇప్పట్లో యెక్కడికీ రావటం జరగదు, మమ్మల్ని చూడాలన్పించినప్పుడల్లా ఇలాగే వచ్చి వెళుతూ వుండండి. ఈ ఇల్లూ వాకిలీ వదిలి... మీ అమ్మ యెక్కడికీ రాదుట, "అనటంతో ఇంక అప్పటికి ఆ ప్రస్తావన ఆగిపోయింది. తల్లిదండ్రులని వదలలేక బాధగానే వెళ్ళిపోయారు పిల్లలందరూ.

మాటిమాటికీ తిరుగుతున్న కళ్ళనీళ్ళని పమిటతో వత్తుకుంటూ దుఃఖాన్ని దిగమింగుకుంటూంది జానికమ్మ ఇంతలో అక్కయ్యా అన్న పిలుపుకి జానకమ్మకి ప్రాణం లేచివచ్చినట్లుంది. కల కాదుగదా అనుకుంటూ కళ్ళునులుముకుని చూసింది. యెదురుగా హిడింబాయమ్మ ప్రయాణపు బడలికతో "హుస్సు" అంటూ గడపల్లో కూలబడింది

"చెల్లాయ్...నువ్వే .." జానకమ్మ అమాంతం విదిలించుకుంది హిడింబాయమ్మని.

"యాత్ర పూర్తిచేసుకువచ్చావా చెల్లాయ్... యెంత అదృష్టవంతురాలివే ... మరిదియేడీ" అంటూ చుట్టూ చూసింది. హిడింబాయమ్మ కళ్ళు తుడుచుకుంటూ. ... అక్కా

[ తరువాయి 17వ పుట ]

మంచివార్త

హోమియోపతి, ప్రకృతివైద్యముల వల్ల సాధ్యముకాక వదలివేయబడిన అన్ని వ్యాధులకు కాయకల్పచికిత్స చేయబడును ఈచికిత్సవల్ల దేహములోని వ్యాధులు తొలిగిపోవుటయే గాక నూతనయవ్వనము కలుగును లావుపాటివారు సన్నగను, బలహీనులు బలవంతులుగాను చేయిబడుదురు వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు ఒకరూపాయిపంపవలెను

శ్రీ యోగాశ్రమము
పెదవాల్తేరు పోస్టు;
విశాఖపట్నం-3

[ 8వ పుట తరువాయి ]

యాత్ర పూర్తిఅయి ఇంటి ముఖం పట్టి వస్తుండగా రెండు రోజులక్రితంనించీ ఆయనకి జ్వరం వస్తుందమ్మా, ఆయన్ని ఆ గడపల్లోవుంచి తాళంచెవికోసం వచ్చా అంటూంటే ... జానకమ్మా గూట్లోంచి తాళంచెవి తెచ్చి స్నేహితురాలికిస్తూ

''చెల్లాయ్... ఆరునెలలు ఆరు సంవత్సరాలుగా గడిచాయంటే నమ్మి. అబ్బ... వంటరి తనంతో బలే బాధ పడ్డానంటె నమ్మి ... అమ్మయ్య... నువ్వు వచ్చావు రోజూ దేవుడిని ప్రార్థించేదాన్ని. నా చెల్లాయీ మరిదీ క్షేమంగా తిరిగి ఇంటికివచ్చి నట్టింట్లో నాలుగు వారాలపాటు పచ్చగా సంసారం చెయ్యాలి, భగవంతుడా అని '' ఇంకా చెప్పుకుపోతూనేవుంది జానికమ్మ కాని ఆదినారాయణగారు ''ఆ విషయాలన్ని తర్వాత ముందు ఆ జ్వరం మనిషికి యేంకావాలో... అవిడ... యెప్పుడు భోంచేసిందో ... కాస్త వాళ్ళకి యేంకావాలో ముందుచూసి ఆతర్వాత తీరుబడిగా స్నేహితులిద్దరూ"

"అయ్యో నామతి మండిపోనూ ...కానిని మంచినీళ్లనా అడక్కుండా యేమేమో వాగేస్తున్నా... ఇదిగో చెల్లాయ్... అ సామానులోపల గిరా చేసి... ఇద్దరూ రండి... కాస్త స్నానంచేసి యెంగిలి పడుదురుగాని... పరేనా" అంటూ స్నేహితురాలిని పంపి ఇంట్లోకివెళ్ళి పొయ్యివెలిగించింది.

జానకమ్మలో అంతవరకూ వున్న "స్తబ్దత" యెగిరి చక్కా పోయింది ప్రాణస్నేహితురాల్ని చూసేసరికి,

హిడింబాయమ్మా వెంకట్రామయ్యా గారూ వుద్యోగరీత్యా వూరి యెప్పుడు వచ్చారో ఆ వూరిప్రజలూ మరిచిపోయారు. ఆ దంపతులూ మరిచిపోయారు యెందుకంటే ఆయన సర్వీసంతా ఆ వూరిలోనే మరిఅయితే ఒక్క సంగతి.

ఆయన అవూరికి వచ్చిన కొత్తలో అవూరికుర్రకారు ఆయనకి ఓ "బిరుదు" ప్రదానంచేశారు "అద్దాలబండి" అని అదే అక్షయంగామారి ఆయన తల్లిదండ్రులు "బారసాల" రోజున వేదోక్తంగా వెండిపళ్ళెంలో బంగారు వుంగరంతో రాశిన వెంకట్రామయ్యా అనే పేరు మరుగున పడిపోయింది.

అందరూ ఆయన యెదురుగా "మాష్టారూ" అని చాటున "అద్దాల బండి" అనీ పిలవటం ఆయనకీ తెలుసు. లోపలలోపల వుడికిలి... అలా అన్న స్కూలు పిల్లలని చావబాది... ఆపైన అతడూ అవూరి ప్రెసిడెంట్ వరకూ వెళ్లి నానాగందర గోళంచేసి విడిచింది ఆ సమస్య ఇంక అంతటితో వూరుకున్నాడు ఆయన విడవకుండా కళ్లజోడు ధరించడమే... ఆ బిరుదు ప్రదానానికి కారణం. ఇంక హిడింబాయమ్మ నల్లగా గుండ్రంగా వుంటుంది, మాట కాస్త తొందరేఅయినా వెన్నలాంటి మనస్సు. మాష్టారు... బయట అందరికీ మంచివాడేఅని పేరు తెచ్చుకున్నా హిడింబాయమ్మకి మాత్రం "నల్లరాయి" పాషాణం లాంటి మనిషి" అని సాధిస్తూనే వుంటుంది భర్తని,

పిల్లలులేకున్నా ఒక్క క్షణంపడదు ఆ భార్యాభర్తలకి కారుమేఘాలు కమ్ముకుని దబదబామంచివృష్టిగావర్షం పడి అంతలోనే ప్రశాంతంగా మారి... తెరిపిఇచ్చినట్లు వుంటుంది. వారి ఇద్దరి కలహంకూడా. వెంకట రామయ్య మాష్టారికి జాతకాలపిచ్చిబోలెడంత. కన్పించిన ప్రతికోయవాడికీ తృణమో ఫణమో, ముట్టచెప్పి... చెయ్యిచూపించుకుని కలిసివస్తుందన్న కాలంకోసం కలలుకంటూ, అదేరోజులు లెఖ్ఖస్తూ, ఆశతో యెదురుచూస్తూనే వుంటారు ఆయన కోయవాడు చెప్పినట్లు ప్రమోషన్‌వచ్చి తనుహెడ్‌మాష్టర్ల నమస్కారాలు అందుకుంటూన్నట్లు కలలు కనటమే మిగిలిపోతోంది.

[తరువాయి 21వ పేజీలో ]


## ప్రకటన

మహారాజశ్రీ నర్సాపురం డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

కొవ్వూరు D. M. C.

O. S. 22/1955

E. P. 448/1969

చీమలకొండ గణపతి ... వాది

ఎదిరి

కారుమూరి వెంకటరామనాథం

వగైరా ప్రతివాద్లు

వేలం కావలసిన స్తిరాస్థి వివరం పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం తాలూకా నేరేడుమిల్లి గ్రామం తాలూకు, 2వ ప్రతివాదికి సంపూర్ణ హక్కు భుక్తములుగల.

జిరాయితీస్థలం ఆర్. ఎస్. 73-4 య 4,88 ట్లు, అర్ ఎస్ 83-1 యం. 67 ట్లు అర్ ఎస్ 89-2 యం. 15 ట్లు వెరసి య 5 70 ట్లులో 2 ప్రతివాదికి గల 1/3 జాయింటు హక్కు య 1-70 ట్లు డెమీ "6-46 చ 1 మీ నానా విధ ఫలవృక్షములసహా.—

అమీనా వాల్యుయేషన్ రు 6550, వాది వాల్యుయేషన్ రు ౨000/-.

వేలం వాయిదా 4-4-1970 వుదయం 11 గంటలనుండి

పి. రామబ్రహ్మం

వకీల్

(17వ పేజీ తరువాయి)

ఆరునెల్ల క్రితం మాష్టారు స్కూలు నుంచి ఇంటికివస్తుంటే ఒక కోయవాడ ఆయనముఖాన్నే సరీఘగా చూసి... మందహాసంచేస్తూ...సమయం యెక్కువ లేదు... హాయిగాయాత్రలన్నీ పూర్తి చేసి ఆఖరికి భద్రాచల రాముడిదగ్గరికి రా... దొరా... అక్కడ నేను నిన్ను తప్పకుండా కలుస్తా... జీవితాలు అశాశ్వతాలు... దీపంవుండగానే చక్కబెట్టుకో... "అంటూ తేదీతో సహా చెప్పి వెళ్ళిపోయాడు

మాష్టారితల తిరిగిపోయింది తనకి ...ఆరు నెలలకంటే... వ్యవధిలేదూ? ఇదినిజమా? ఆకోయవాడి ముఖంలో యేదో తేజస్సు వెలిగిపోతోంది. మాటె ...అంత స్వతంగా మాట్లాడగలిగాడు? యేమిటివంతా... ఆయన కళ్ళముందున్న యెలాగో అలాగ ఇల్లుచేరేడు, తలఅంతా యేవో అర్థంపర్థంలేని ఆలోచనలలో.

ఆరునెలల భాగ్యానికి యెందుకు ఇంత తాపత్రయం చాలీచాలని జీతంలో కూడా ముందు చూపులో... "ఇన్సూరెన్సు" వల్ల కాదు... యెందుకివన్నీ... యెవ్వరోతిని సుఖపడేందుకు... తను యెందుకింత కష్టపడటం ... గొంతుచించుకుని... కాస్తయినా విశ్రాంతిలేకుండా ఇన్ని ప్రవేట్లు యెందుకు...? స్కూల్లో పిల్లలకి సరిగ్గా చెప్పకుండా... ఆ పిల్లల తల్లి దండ్రుల రక్తంపోడ్చిన... ఆడబ్బు తనకెందుకు? మాష్టారిలో ఆత్మవిమర్శ యెక్కువై పోయింది ... ఛీ... వెధవ జీవితం... బ్రతికిన నాలుగురోజులూ నిజాయితీగా బ్రతకాలి... ఇలా యెన్ని ఆలోచిస్తున్నా ఆయనకిమాత్రం డిశంబరు ఇరవై యెనిమిది తారీఖుమీదే వుండేది దృష్టి ...ఇంక స్కూల్లోని పిల్లలకి పాఠాలు చెప్పటంలో శ్రద్ధ తీసుకున్నాడు, అప్పటివరకూ మాటిమాటికీ తగూదిగే ఆయన స్వభావం కాస్తకాస్త మారజొచ్చింది హిడింబాయమ్మ బోలెడంత ఆశ్చర్యపడింది ఈ మార్పుకి. ఆయన మాత్రం ఈ విషయం భార్యకి తెలియనీయలేదు భర్తలోని ఈమార్పు ఆవిడకి నచ్చటంలేదు, ఆవిడకి తోచటం లేదు కూడా అవును మరి చీటికీమాటికీ ఇద్దరూ మాటామాట అనుకుంటూంటే బోలెడంత కాలక్షేపం ఆవిడకి

జానకమ్మ హిడింబాయమ్మా ప్రాణస్నేహితులే అయినా అక్కా... చెల్లీఅనుకుంటూ అన్యోన్యంగా వుండేవారు. యేకాస్త కష్టంగాని సుఖం గాని, జానకమ్మ దగ్గర వెళ్ళిపోసుకుంటే గాని హిడింబాయమ్మ ఒక్క క్షణం వుండలేకపోయేది తీర్థయాత్రలకంటూ వెళ్ళి ఆరునెలలు కనపడినదేముడినల్లా "నా పసుపుకుంకుమ నిలుపుస్వామీ" "అంటూ కంటికీమంటికీ యేకధారగా యేడిచింది మాష్టారు యెంతజాగ్రత్తపడ్డా ఈ యాత్రలకి అసలు మూల్ల కారణం పసికట్టేసింది ఆవిడ.

[తరువాయి 24వ పేజీలో ]

ప్రకటన

మహారాజశ్రీ విజయవాడ డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

S. C. 546/69

మెహర్ క్లాత్ షాపు విజయవాడ ... వాది

and

ఎన్. వి. రమేష్ బాదరు ... ప్రతివాది

ప్రతివాదివల్ల రావలసిన బాకీని రాబట్టుకొనుటకు వాదిపై కోర్టులో దావా దాఖలుచేయగా ప్రతివాదికి పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు నిమిత్తం ది 20-3-70 వ తేదీకి వాయిదా వేసినారు గాన సదరు వాయిదాకు పగలు 10-1/2 గంటలకు ప్రతివాది హాజరై తన ఆక్షేపణలు తెల్పుకొననియెడల పైదావా ప్రతివాది పరోక్షమందు విమర్శించి తీర్మానించబడునని యిందు మూలంగా తెలియచేయడమైనది.

సి. చక్రవర్తి
వాది తరఫు అడ్వకేటు

ప్రకటన

విజయవాడ ప్రిన్సిపల్ సబార్డినేటు జడ్జివారి కోర్టులో

O. S. 298/1969

బుజ్జా రామారావు అండ్ కంపెనీ విజయవాడ

Rpresented by Partner

బుజ్జా రామారావు ... వాది

Vs

ఆకుల దుర్గారావు S/O విజయవాడ ... 5వ ప్రతివాది

దావా నోటీసు

ఈ నంబరులో వాదికి ప్రతివాదుల వలన రావలసిన ఖాతా బాకీ నిమిత్తం యీ దావా దాఖలుచేయబడినది, 5వ ప్రతివాది హాజరు నోటీసు నిమిత్తం ది 24-3-70 తేదికి వాయిదా వేసినారు గనుక ఎట్టి ఆక్షేపణలున్న యెడల 24-3-70 తేదీ ఉదయం 11 గంటలకు సదరు కోర్టులో తెలియపర్చుకోవలెను లేని యెడల దావా పరోక్షమున డిక్రీ యివ్వబడును,

మంచనపల్లి నరసింహారావు
వాది తరఫు అడ్వకేటు